

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం

06 ఫిబ్రవరి 2026 పేజీలు : 08




### జీఎస్టీ ఆదాయం పెంచేందుకు
# పని చేయాలి
**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్య ఆదాయ వనరుగా ఉన్న జీఎస్టీ వసూళ్లను పెంచేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. గురు వారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్‌లో కమర్షి యల్ టాక్స్ శాఖతో వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయ సమావేశం నిర్వహించారు. తొలుత జాయింట్ కమిషనర్ (స్టేట్ టాక్స్) వై.కిరణ్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పన్ను వసూళ్ల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నమోదు కాని వ్యాపార సంస్థలను గుర్తించి జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని, పన్ను ఎగవేతను అరికట్టేందుకు శాఖల మధ్య సమాచారాన్ని క్రమం తప్పకుండా పంచుకోవాలని సూచిం చారు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపుల సమయంలో జీఎస్టీ, టీడీఎస్ నిబం ధనలు తప్పనిసరిగా అమలు చేయాల ని, రూ.2.5 లక్షలకు పైబడిన సరఫరా ఒప్పందాలపై జీఎస్టీ ఆర్ సెవెన్ ద్వారా టిడిఎస్ చెల్లింపులు చేయాలని ఆదేశిం చారు. పన్ను ఎగవేతదారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. అదేవిధంగా పన్ను బకాయిల వసూళ్లకు సంబంధించి బకాయిదారుల ఆస్తుల వివరాలను కమర్షియల్ టాక్స్ శాఖకు అందిం చాలని, పన్ను ఎగవేతదా రులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రానైట్ తదితర సరుకు ల అక్రమ రవాణాను అరికట్టేందు కు రవాణా, మైనింగ్ శాఖలు సమన్వ యంతో పని చేయాలని సూచించారు. కాంట్రాక్టర్లు డీజిల్‌ను స్థానికంగా కొనుగోలు చేయడం ద్వారా రాష్ట్రానికి పన్ను ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. అంతేకా కుండా రూ.10 లక్షల వార్షిక టర్నోవర్ దాటిన వ్యాపార సంస్థలు, డాక్టర్లు, ఆర్కిటెక్ట్స్ వంటి నిపుణులు ప్రొఫెషన్ టాక్స్ చట్టం కింద పన్ను చెల్లించాలని కలెక్టర్ వివరించారు. సమావేశం లో జాయింట్ కమిషనర్ (స్టేట్‌టాక్స్) వై.కిరణ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ సత్య ప్రకాష్, ఏఎస్‌పి దీక్ష, మున్సిపల్ కమిషనర్ నందన్, జడ్పీ సీఈఓ శ్రీధర్‌రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనే యులు, పరిశ్రమల శాఖ అధికారి శ్రీధర్, డిటిసి చందర్, డిపిఓ వసుమతి, డిఇఓ బాలాజీ రావు, కమర్షియల్ టాక్స్ అధికారులు గోపీచంద్, సోమ సుందర ప్రసాద్, గౌస్ పీర, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



### నగదు చోరీ కేసులో..
# ముద్దాయి అరెస్ట్




**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

నగరంలోని సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక సినిమా హాల్ దగ్గర శుభమస్తు ఫోటో ఫ్రేమ్ వర్క్ షాపులో రేకులు పగలగొట్టి నగదు చోరీ చేసిన ముద్దాయిని అరెస్టు చేసినట్లు నెల్లూరు టౌన్ ఏఎస్‌పి దీక్ష గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఏఎస్పి దీక్ష మాట్లాడుతూ.. పుల్లకూర సాయి కిషోర్ సంతపేట పరిధిలోని వినాయక సినిమా హాల్ వద్ద శు భమస్తు ఫోటో ఫ్రేమ్ వర్క్ షాపును నిర్వహిస్తూ ఉన్నాడని, ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీన షాప్ క్లోజ్ చేసి మరుసటి రోజు ఉదయం షాపు తెరిచి చూడగా ఎవరో గుర్తు తెలియని దొంగలు షాపు పైకప్పు రేకులను పగలగొట్టి షాపులోనికి వెళ్లి టేబుల్ డ్రాయర్‌లో ఉన్న 20 వేల నగదు దొంగిలించుకుని -మిగతా 3లో

### అభివృద్ధి పనులన్నీ నాణ్యతతో
# సకాలంలో పూర్తి చేయాలి
**ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం మేయర్ చాంబర్లో కార్పొరేషన్ ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్,హౌసింగ్ విభాగం అధికారులతో రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేయర్ రూప్‌కుమార్ యాదవ్, నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు కమిషనర్ వై.ఓ నందన్ -మిగతా 3లో

# 21 బార్‌లకు 87 దరఖాస్తులు

- లాటరీ విధానం ద్వారా బార్ల ఎంపిక
- కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన లాటరీ ప్రక్రియ
- నెల్లూరుకి 18, కావలి 2, ఆత్మకూరు 1




లాటరీ పద్ధతి నిర్వహిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్ల

### ఏపీలో మెట్రో రైల్ ప్రాజెక్టు ప్రతిపాదనల
# వివరాలేంటి ?

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెట్రో రైల్ ప్రాజెక్టు ప్రతిపాదనల వివరాలు తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. అలాగే దేశవ్యాప్తంగా దేశవ్యాప్తంగా ఉన్న మెట్రో రైలు ప్రాజెక్టుల స్థితికి సంబంధించిన వివరాలు ఆరా తీశారు. గత ఐదేళ్ల కాలంలో మెట్రో రైలు ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ, అప్‌గ్రేడేషన్ కోసం కేటాయించి న నిధులపై ప్రశ్నించారు. అలాగే మెట్రో రైలు ప్రాజెక్టుల ద్వారా వార్షిక ప్రయాణీకుల రద్దీ, పెండింగ్‌లో ఉన్న మెట్రో రైలు ప్రాజెక్టులు, వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వం తీసుకున్న



చర్యల వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నల కు కేంద్ర గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి తోఖాన్ సాహు సమాధానం ఇచ్చారు. 2025లో ఆంధ్రప్రదేశ్ -మిగతా 3లో

# కళ్ళ అద్దాలతో ఆరోగ్యం.. కంటిచూపు పొందవచ్చు





32వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లూరి అవినాష్

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ అసోసియేషన్, క్యాథలిక్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, వియాని హోమ్ సంయుక్త ఆధ్వర్యంలో స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి ఆర్థిక సహకారంతో గురువారం డైకస్ రోడ్ సెంటర్లోని వియాని హోంలో 35 మందికి ఉచితంగా కంటి అద్దములు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన 32వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లూరి అవినాష్ మాట్లాడుతూ.. కళ్ళ అద్దాలు అందానికే కాదని, ఆరోగ్యానికి, కంటిచూపుకన్నారు. గత వారం వైకుంఠపురంలో స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ వారు కంటి పరీక్షలు నిర్వహించిన పేదవారికి కళ్ళఅద్దాలు అందజేస్తున్నారని, కంటి శస్త్ర చికిత్సలు అవసరమైనవారికి ఉచితంగా ఆపరేషన్ చేస్తామని హామీ ఇచ్చారని, కంటి అద్దాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కొత్తగా కంటి అద్దాలు వాడేవారికి ఏదైనా ఇబ్బంది కలిగితే, అవసరమైతే డాక్టర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు. కళ్ళ గురించి ఎలాంటి అశ్రద్ధ చేయరాదని, సరైన సమయానికి నిపుణులను సంప్రదించాలన్నారు. ఫాదర్ రాసారియో మాట్లాడుతూ.. పీ.హెచ్.పీ అసోసియేషన్, స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ వారిని ఒప్పించి నిరుపేదల కంటి సంరక్షణ కొరకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్నందుకు, అద్దములు అందజేసినందుకు అభినందనలు తెలియజేశారు. అనంతరం కార్పొరేటర్ తాళ్లూరి అవినాష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ అనుముల జయప్రకాష్, రూడ్స్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్బాషా, జిల్లా పి.హెచ్.పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, వియాని హోమ్ సిస్టర్స్ రమ, జయ, హాస్పిటల్ మేనేజర్ రాంబాబు, పిఆర్వో వెంకటేష్, ఆశాలు విజయ, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 25 బంగారు కుటుంబాలకు బియ్యం పంపిణీ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ వై ఓ నందన్ ఆదేశముల మేరకు నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ డి. చెన్నుడు పి4 మార్గదర్శి కార్యక్రమంలో భాగంగా స్వంత నిధులతో 25 బంగారు కుటుంబాలకు గురువారం బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. పి4 మార్గదర్శి కార్యక్రమం కింద 25 బంగారు కుటుంబాలను డిప్యూటీ కమిషనర్ దత్తత తీసుకున్నారు. అందులో భాగంగా 4వ వార్డులో నిర్వహించిన సమావేశంలో ప్రతి బంగారు కుటుంబానికి మార్గదర్శి ద్వారా 25 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 4వ వార్డు ఇన్‌చార్జి మామిడాల మధు మాట్లాడుతూ, బంగారు కుటుంబాలకు అవసరమైన సహాయం, మార్గదర్శకత అందించేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. పి4 మార్గదర్శి కార్యక్రమం ద్వారా సమాజంలోని బలహీన వర్గాలను ఆదుకోవడం ప్రధాన లక్ష్యమని, బంగారు కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా



నిరంతరం సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డీఈఈ శ్రీనివాస రెడ్డి, మాజీ కార్పొరేటర్ పొత్తూరి శైలజ, స్థానిక ప్రజాప్రతినిధులు, సివిఎపి (పి4) యూనిట్ సిబ్బంది, వార్డు సచివాలయం సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచుతున్న వెంకటాచలం సీహెచ్‌సీ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా వెంకటాచలం సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ) ముందంజలో నిలుస్తోందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా 84.29 శాతం స్కోరుతో జాతీయస్థాయి క్వాలిటీ సర్టిఫికేషన్ సాధించడం గర్వకారణమన్నారు. రాష్ట్రంలో కేవలం రెండు సామాజిక ఆరోగ్య కేంద్రాలకు మాత్రమే ఈ గుర్తింపు లభించగా, వాటిలో వెంకటాచలం సీహెచ్‌సీ ఒకటిగా నిలవడం అందరి సమిష్టి కృషికి నిదర్శనమన్నారు. సీఎస్ఆర్ నిధులతో ఆస్పత్రిలో అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రైవేటుకు దీటుగా వైద్యసేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుల అంకితభావాన్ని ఎమ్మెల్యే ప్రశంసించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుతున్న మెరుగైన వైద్యసేవలను ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## వీఎస్‌యూలో 'శాంతి సమర్' పుస్తకావిష్కరణ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ప్రసిద్ధ రచయిత పోట్లూరు సుబ్రహ్మణ్యం కథల హిందీ అనువాద సంకలనం 'శాంతి సమర్'ను ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఆవిష్కరించారు. తెలుగు సాహిత్యాన్ని ఇతర భాషల్లోకి అనువదించడం ద్వారా భాషల మధ్య అనుసంధానం బలపడుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ గంగిశెట్టి శివకుమార్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, రచయితల సంఘ ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నక్ష ప్రాజెక్ట్ పనితీరును తనిఖీ చేసిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో జరుగుతున్న నక్ష ప్రాజెక్టు కార్యక్రమం పనితీరును కమిషనర్ వై.ఓ.నందన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. నక్ష ప్రాజెక్ట్ కార్యక్రమం పురోగతిని సంబంధిత విభాగం టౌన్ ప్లానింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నక్ష ప్రాజెక్టు నిర్వహణను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్దేశించాయని, ప్రణాళికాబద్ధంగా ప్రాజెక్టు నిర్వహణను చేపట్టి నగరవ్యాప్తంగా అన్ని భవనాలను నక్ష ప్రాజెక్టు సర్వే ద్వారా నిర్దేశించిన సమయంలోపు మ్యాపింగ్ చేయించాలని వార్డు ప్లానింగ్ సచివాలయ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు.

## ఇన్చార్జి మేయర్‌ను కలిసిన హెల్త్ ఆఫీసర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఓ.దినేష్ గురువారం ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్‌ను మేయర్ కార్యాలయంలో కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. డాక్టర్ దినేష్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగం నగరవ్యాప్తంగా ప్రణాళికబద్ధంగా పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టాలని మేయర్ ఆకాంక్షించారు.

## అనుమతించిన మేరకే లేఅవుట్‌లో నిర్మాణాలు ఉండాలి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక 13వ డివిజన్ పద్మావతి గ్రీన్ సిటీ లే అవుట్‌ను టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. లేఅవుట్ నిర్మాణానికి అవసరమైన అనుమతులు, ప్లాను తదితర పత్రాలను కమిషనర్ తనిఖీ చేసి లే అవుట్ నిర్వాహకులకు వివిధ సూచనలు జారీ చేశారు. అనుమతించిన మేరకు మాత్రమే లేఔట్ నిర్మాణం జరిగేలా పర్యవేక్షించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం ఏసిపి వేణు, టిపిఓ సతీష్, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ఋణాల చెక్కుల పంపిణీ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని చౌటపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) కార్యాలయంలో గురువారం రైతులకు ఋణాలకు సంబంధించిన చెక్కులను చైర్మన్ రావూరు రాధాకృష్ణమ నాయుడు అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కట్టంరెడ్డి రాధాకృష్ణరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఆస్తోటి నాగరాజు, సీఈఓ రవిచంద్ర పాల్గొన్నారు. రైతులకు అవసరమైన ఆర్థిక సహాయం సకాలంలో అందేలా సహకార సంఘం కృషి చేస్తుందని వారు తెలిపారు.

# రాష్ట్రంలోనే అత్యుత్తమ సబ్ బ్రాంచ్ కావలి రెడ్‌క్రాస్

### రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వైడి రామారావు



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోనే అత్యుత్తమ సబ్ బ్రాంచ్ కావలి రెడ్ క్రాస్ అని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ చైర్మన్ వైడి రామారావు పేర్కొన్నారు. గురువారం రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మన్ వైడి రామారావు, వైస్ చైర్మన్ పి రామచంద్రరాజు, కోశాధికారి డాక్టర్ శ్రీహరిరావు కావలి సబ్‌బ్రాంచ్‌ను సందర్శించారు. నిర్మాణంలో ఉన్న కాన్సర్ నిర్ధారణ కేంద్రం, ఐ బ్యాంకు, హోమ్ నర్సింగ్, యోగ కేంద్రం భవనాలను వారు పరిశీంచారు. అనంతరం కావలి రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తలసేమియా బాధితులకు నాణ్యమైన సేవలు అందించేందుకు, అర్హులైన వారికి బోన్‌మారో మార్పిడి ఆపరేషన్లు నిర్వహించేందుకు బెంగుళూరుకు చెందిన సంకల్ప ట్రస్ట్ ఒప్పందం కుదుర్చుకున్నామని, జిల్లా కేంద్రం కానప్పటికి కావలి తలసేమియా డే కేర్ సెంటర్ ను ఆ యంఓయూ చేర్చామని అన్నారు. కావలికి మరింత సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్ర వైస్ చైర్మన్ రామచంద్ర రాజు మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్‌లో రాజకీయాలకు తావు లేదని, రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ పార్టీలలో పదవులు ఉన్నవారిని తొలగించామన్నారు. రెడ్‌క్రాస్ మూల సిద్ధాంతల ప్రకారం తటస్థంగా సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్‌క్రాస్ రధసారధులు వైడి రామారావు, రామ చంద్రరాజు, డాక్టర్ శ్రీహరిరావులను కావలి పాలకమండలి సభ్యులు ఘనంగా సత్కరించారు. కావలి భూరి విరాళాలు అందజేసిన బచ్చు వీరా స్వామి, పచ్చిపులుసు వెంకన్నలను వైడి రామారావు సత్కరించారు. అనంతరం కావలి ఆర్డీఓ, రెడ్ క్రాస్ అధ్యక్షులు సన్నీ వంశీకృష్ణను కలసి సత్కరించి, కావలి రెడ్ క్రాస్ ద్వారా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్, చైర్మన్ డిరవిప్రకాష్, వైస్ చైర్మన్ కె. హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, పాలక మండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసన్నకుమార్, ప్రణీత్, జనిగర్ల మనోహర్, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, ఇంజనీర్ అలహరి శ్రీనివాసకుమార్, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నగదు చోరీ కేసులో ముద్దాయి అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)





పోయినట్లు రిపోర్ట్ ఇవ్వగా దర్యాప్తులో భాగంగా సంతపేట సర్కిల్ ఇన్ స్పెక్టర్ వైవీ సోమ య్య, ఎస్ఐ బాలకృష్ణ, సిబ్బంది సాంకేతిక ఆధారంగా నేట్రంబాకా శివ శంకరయ్య అలియాస్ శివ (24) ఇందుకూరుపేట గ్రామంగా ముద్దాయి ఆచూకీ తెలుసుకొని ముద్దాయిని గురువారం మధ్యాహ్నం సింహపురి లాడ్జ్ దగ్గరలో రైల్వే స్టేషన్ రోడ్డు వద్ద అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 14 వేల నగదు స్వాధీనం రిమాండ్‌కు పంపి నట్లు తెలియజేశారు. ముద్దాయిపై గతంలో అల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఒక మర్డర్ కేసు, ఇందుకూరు పేట పోలీస్ స్టేషన్లో పలు దొంగతనం కేసులు ఉన్నట్లు ఏఎస్పీ దీక్ష తెలియజేశారు. అంతేకాకుండా నగరంలోని అన్ని వ్యాపార షాపుల వద్ద సీసీటీవీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవా ల్సిందిగా సదరు షాపుల యజమానులకు పోలీసు వారి విజ్ఞప్తి అని సంతపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వైవీ సోమయ్య సూచించారు.

### మహిళకు మత్తు పానీయం ఇచ్చి చోరీ చేసిన బంగారు నగలు రికవరీ

చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభ పద్ధతిలో డబ్బు సంపాదించాలని సుమారు మూడు నెలల క్రితం నెల్లూరు రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఫిర్యాదుని పరిచయం చేసుకొని ఆమెతో తరచూ ఫోన్లో మాట్లాడుతూ ఉండి 6 వేల రూపాయలు అప్పుగా తీసుకొని, ఆ డబ్బులు తిరిగి ఇస్తానని గత సంవత్సరం ఆగస్టు 27న సాయంత్రం ఫిర్యాదికి ఫోన్ చేసి నెల్లూరు రైల్వే స్టేషన్ రోడ్‌లోని రాధాకృష్ణ లాడ్జి వద్దకు రమ్మని చెప్పగా అక్కడికి వెళ్లిన ఫిర్యాదుకి ముద్దాయి విశ్వనాధుల నరేష్(22) కేశరాజు పల్లి గ్రామం నల్గొండ జిల్లా తెలంగాణ, మత్తు మాత్రలు కలిపిన కూల్‌డ్రింక్ ఇచ్చి తాగించి ఆమె స్పృహ తప్పిపోయిన తర్వాత ఆమె ఒంటిపై ఉన్న బంగారు నగలు 130 గ్రాములు విలువ రూ.18 లక్షలు, సెల్‌ఫోన్ దొంగలించుకుని పోయాడు. వాటిని అమ్ముకొని చెడు వ్యసనాలకు ఖర్చు పెట్టుకోవాలని నేపథ్యంలో కదులు ముద్దాయిని 2025 సెప్టెంబర్ 19న అరెస్టు చేసి అతని వద్ద 80 గ్రాములు బంగారం, ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకొని ముద్దాయిను రిమాండ్కు పంపడం జరిగింది. ముద్దాయి ఒప్పుకోలు మేరకు మిగిలిన 50 గ్రాములు బంగారాన్ని వైజాగ్‌లో ముత్తూట్ బ్యాంకు నుండి ఈ ఏడాది ఫిబ్రవరి 2వ తేదీన స్వాధీనం చేసుకోవడం జరిగిందని నెల్లూరు టౌన్ ఎస్పి దీక్ష తెలియజేశారు. చోరీ కేసులోని దొంగతనం జరిగిన మొత్తం చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న సంతపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వైవి సోమయ్య, ఎస్సై బాలకృష్ణ, వారి సిబ్బంది సుబ్బారావు, భాస్కర్, వెంకటేశ్వర్లు, గోపి, అల్లా బక్షు, రఫీలను నెల్లూరు టౌన్ ఎస్పి దీక్ష ఈ సందర్భంగా అభినందించి రివార్డులు అందజేశారు.

## వెంకటేశ్వర స్వామికి వెండి ఆభరణాలు బహుకరణ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణానికి చెందిన యనమల దశరథ రామిరెడ్డి – ఓబులమ్మ దంపతులు వారి కుటుంబ సభ్యులు స్వామివారి సేవలో భాగంగా అయ్యప్ప నగర్ లో వెలసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు జరిపి గురువారం వెండి ఆభరణాలు బహుకరించారు. సుమారు రూ. 5 లక్షలు విలువైన స్వామి వారు ధరించే వెండి శంకు, చక్రాలను విరాళంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దాత కుటుంబ సభ్యులను ఆశీర్వదిస్తూ, స్వామివారి కృపతో వారి కుటుంబానికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు అల్లూరు రమణయ్య స్వామి, ప్రధానార్చకులు వాకాని శ్రీనివాసచార్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వారిపై అనవసరమైన ఒత్తిడిని తగ్గించాలని బీటీఏ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పొదల కూరు మండలంలోని అమ్మవారిపాలెం, మొగల్లూరు, ఇనుకుర్తి, పొదల కూరు క్లస్టర్ పరిధిలోని పాఠశాలల్లో దీూా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరాల తరబడి అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరిం చాలన్నారు. బోధనేతర కార్యక్రమాల పేరుతో ఉపాధ్యాయులపై మోపుతు న్న భారం తగ్గించి, విద్యాభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేసేలా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో దీూా జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ ,రాష్ట్ర కార్యదర్శి ఊట్ల రఘు,మండల అధ్యక్షులు హజరత్ కన్వినర్ ఖాజా రంతుల్లా, గౌస్ బాషా,శీనయ్య, చక్రపాణి, విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో మెట్రో రైల్ ప్రాజెక్టు ప్రతిపాదనల వివరాలేంటి ?

(మొదటి పేజీ తరువాయి)

నగరాల కోసం సమగ్ర మొబిలిటీ ప్లాన్ తయారీకి రూ. 84.48 లక్షలు విడుదల చేసినట్లు వివరించారు. మెట్రో ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేలా చూసేందుకు సంబంధిత ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన హైపవర్డ్ కమిటీ సమీక్షిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రత్యేక బోర్డులు చాలా మెట్రో రైలు ప్రాజెక్టులను జాయింట్ వెంచర్ స్పెషల్ పర్పస్ వెహికల్ అమలు చేస్తున్నాయని చెప్పారు. మెట్రో ప్రాజెక్టుల తదుపరి పురోగతిని కేంద్ర ప్రభుత్వం ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్, ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ కింద సమీక్షిస్తుందన్నారు.

## జిల్లాలో 21 బార్‌లకు 87 దరఖాస్తులు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో ఓపెన్ కేటగరీకి సంబంధించిన మొత్తం 21 బార్లకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ద్వారా నోటిఫికేషన్ జారీ చేయబడగా, ఈ 21 బార్లకు సంబంధించి మొత్తం 87 దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులపై గురువారం, నెల్లూరు నగరంలోని కలెక్టర్ కార్యాలయంలోని శంకరన్ హాలులో, కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన లాటరీ విధానం ద్వారా మొత్తం 21 బార్లను కేటాయించారు. ఈ లాటరీ ప్రక్రియలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ శంకరయ్య, సహాయ కమిషనర్ దయా సాగర్, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసులు నాయుడు, సహాయ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రమేష్, సహాయ ప్రొహిబిషం, ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) జగదీశ్వర రెడ్డి, ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు, సబ్-ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. ఈ లాటరీ ద్వారా నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18 బార్లు, 2025-26 సంవత్సరానికి గాను రూ.10,12,50,000 లైసెన్స్ ఫీజుతో కేటాయించారు. కావలి మున్సిపాలిటీ పరిధిలోని రెండు బార్లు, రూ. 82,50,000/- లైసెన్స్ ఫీజుతో కేటాయించారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 1 బార్, రూ.26,25,000/- లైసెన్స్ ఫీజుతో కేటాయించారు. లాటరీ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా మరియు నిబంధనల ప్రకారం నిర్వహించడం జరిగిందని అధికారి తెలియజేశారు.

## అభివృద్ధి పనులన్నీ నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణల ఆశీస్సులతో ఇటీవల రూరల్ నియోజకవర్గంలో 25 కోట్ల రూపాయలతో 240 అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశామని తెలిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ అత్యంత నాణ్యతతో నిర్దేశించిన సమయంలోపు పూర్తయ్యేలా ప్రణాళిక బద్ధంగా నిర్వహించేందుకు అధికారులతో సమీక్షించామని తెలిపారు. రూరల్ నియోజకవర్గం పరిధిలో దోమల బెడదను నివారించేందుకు కార్పొరేషన్ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని చర్యలను క్రమంతప్పకుండా తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. నియోజకవర్గం పరిధిలోని 26 డివిజన్లలో అభివృద్ధి పనులు నాణ్యతతో అత్యంత వేగవంతంగా జరిగేలా పర్యవేక్షించనున్నామని, అందులో భాగంగా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి దిశానిర్దేశం చేసామని తెలిపారు. జిల్లా మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డిలు, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీదా రవిచంద్రల నాయకత్వంలో రూరల్ నియోజకవర్గంలో ప్రజలకు అన్ని మౌలిక వసతులను కల్పించి ఆదర్శంగా తీర్చిదిద్దబోతున్నామని మేయర్ ప్రకటించారు. కమిషనర్ వైఓ నందన్ మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గం పరిధిలో నిర్దేశించిన అన్ని అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా అధికారులు అందరినీ సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షిస్తామన్నారు. సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఎస్ఈ రహమంత్ జాని, హెల్త్ ఆఫీసర్ ఓ.దినేష్, ఇంజనీరింగ్, అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేస్తున్నాం

## నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి





**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కలివెలపాలెం గ్రామంలో 1 కోటి 20 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రాష్ట్రంలోనే 3ఫేస్ -24 గంటల కరెంటు పనులను పూర్తి చేసిన మొదటి నియోజకవర్గం నెల్లూరు రూరల్ పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అన్ని స్మశాన వాటికలను అన్ని వసతులతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ఎన్నికలు లేని వేళ కులాలకు, మతాలకు, పార్టీలకతీతంగా అభివృద్ధిలో కలిసి పనిచేసేందుకు అన్ని పార్టీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఏఎంసి చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్‌లు సారంగం గున్నయ్య, జలదంకి సుధాకర్, టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, కలివేలపాలెం పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ చెన్నారెడ్డి శ్రీనివాసులరెడ్డి, జెడ్పి కోఆప్షన్ మెంబర్ అలాబక్షు, టిడిపి నాయకులు వెడిచెర్ల వెంకటేశ్వర్లు యాదవ్, చెన్నారెడ్డి సురేందర్ రెడ్డి, యదనపర్తి శ్రీనివాసులు రెడ్డి, జగదీష్ రెడ్డి, రమేష్ రెడ్డి, చెవిరెడ్డి సనత్ కుమార్ రెడ్డి, పోతయ్య, శివప్రసాద్, ఈశ్వరయ్య, వెంకటరమణయ్య, మధు, హజరత్, శ్రీనివాసులు, వెంకటశేషయ్య, సీనయ్య, బెల్లంకొండ కిషోర్ నాయుడు, మురళి రెడ్డి, జడ రాజేష్, లక్ష్మణ్, మునిచంద్ర, కృష్ణయ్య, శ్యామయ్య, రవి, శ్రీనివాసులు, విజయ్‌కుమార్, వెంకట్‌రావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులుయాదవ్, కిరణ్, అల్లాబక్షు, కరిముల్లా, రాజేష్ పాల్గొన్నారు.

# అమరావతికి తరలిన సాగునీటి సంఘ నేతలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండలం నుండి సాగునీటి సంఘాల నేతలు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలసి అమరావతిలో జరుగుతున్న మన నీరు మన భవిష్యత్తు కార్యక్రమానికి హాజరయ్యేందుకు తరలివెళ్లారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి సాగునీటి సంఘ అధ్యక్షులు ఉపాధ్యక్షులు టిడిపి క్లస్టర్ ఇన్చార్జిలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా నేటిపారుదల శాఖ డిఈ, ఏఈ మాట్లాడుతూ.. మన నీరు మన భవిష్యత్తు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతతో జరిగే కార్యక్రమానికి రైతుల్ని తీసుకు వెళ్తున్నామన్నారు. రానున్న రోజుల్లో చాగులేటి వ్యవస్థను బలోపేతం చేయడం, నీటి సంరక్షణపై అవగాహన కల్పించడం లక్ష్యమని తెలిపారు. నీటి వృధాను అరికట్టి ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి పొదుపుగా వాడుకుంటూ భవిష్యత్ తరాలకు నీటి లభ్యతను అందించడం లక్ష్యమన్నారు. నీటిని ఎలా సమర్థవంతంగా వినియోగించుకోవాలో మన నీరు మన భవిష్యత్తు కార్యక్రమంలో వివరించడం జరుగుతుందన్నారు.



రాష్ట్రంలో తాగునీటి కష్టాలను శాశ్వతంగా తీర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారని, నీటి సంఘాలకు నిధులు, అధికారాలు కట్టబెడుతూ సాగునీటి నిర్వహణలో రైతులను భాగస్వాములు చేయాలని ఉద్దేశంతో ఉన్నారన్నారు. కార్యక్రమంలో సాగునీటి సంఘ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, తెలుగుదేశం నేతలు ఉన్నారు.

# హౌసింగ్ కుంభకోణానికి తొలి బాధ్యుడు.. పూర్వపు ఎండి శివప్రసాద్

## ఇన్చార్జి ఎండి శివప్రసాద్‌పై సిబిఐకు, రాష్ట్ర ప్రభుత్వం ఫిర్యాదు చేయాలని బిజెపి నేత మిడతల రమేష్ డిమాండ్



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** గృహ నిర్మాణ శాఖలో జరిగిన భారీ కుంభకోణాలకు తొలి బాధ్యుడు పూర్వపు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివకుమార్ అని.. ఆయనపై రాష్ట్ర ప్రభుత్వం సిబిఐకు ఫిర్యాదు చేయాలని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్టేట్ హౌసింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ అజయ్ జైన్‌కు మిడతల రమేష్ లేఖ రాశారు. ఈ సందర్భంగా మిడతల రమేష్ మాట్లాడుతూ.. దారిద్ర రేఖకు దిగువనున్న నిరుపేదల సొంత ఇంటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన పక్కాగృహాల నిర్మాణాల్లోనాసిరక నిర్మాణాలు. తలుపులు.. ద్వారబందరాలు.. మెటీరియల్ లేకుండా నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులు అడగకపోయినా అడ్వాన్స్ పేమెంట్లు చెల్లించడం, లక్షల గృహాల నిర్మాణానికి టెండర్లు ప్రక్రియ లేకుండా చేయడం, నాశిరకం నిర్మాణాలకు ఎవరు బాధ్యత కాకుండా చూడడం, లబ్ధిదారుల నివాసానికి వీలు లేకుండా నిర్మాణాలలో నిధులు దారి మళ్లింపు.. ఇలాంటి చర్యలను వ్యూహాత్మకంగా పథకం రచించారని, జగనన్న కాలనీల నిర్మాణం పేరుతో భారీ కుంభకోణం చేశారని ధ్వజమెత్తారు. అప్పటి హౌసింగ్ శాఖలో ఎండి గాను అంతకుముందు జేఎండిగా బాధ్యతలు నిర్వహించిన శివప్రసాద్ మాత్రమే అందుకు బాధ్యులని, వేల కోట్లు దుర్వినియోగం జరిగినప్పటికీ కేవలం రూ. 400 కోట్ల మేర దుర్వినియోగం జరిగినట్లు ఏపీ విజిలెన్స్ గుర్తించిందన్నారు. పర్సంటేజ్‌ల పేరుతో బిల్లులు చెల్లించారని, నేడు రాష్ట్రంలో పలువురు హౌసింగ్ అధికారులకు రికవరీ నోటీసులు జారీ అయ్యాయని, సదరు నోటీసులతో అధికారులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఏపీ విజిలెన్స్ తన నివేదికలో హౌసింగ్ కుంభకోణాలకు సూత్రధారి శివప్రసాద్‌గా నిర్ధారించిందని.. ప్రాథమిక రికవరీ చర్యలు జేఎండి, ఎండిగా బాధ్యతలు నిర్వహించిన శివప్రసాద్ నుంచి ప్రారంభించాలని బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. శివప్రసాద్ ఐఎఫ్ఎస్ అధికారి అయినందువల్ల అతనిపై చర్యలకు సాంకేతిక ఇబ్బందులు ఉన్నట్లయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును కేంద్ర సంస్థ సిబిఐకి అప్పగించాలని మిడతల రమేష్ డిమాండ్ చేశారు.

## ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నిని కలిసిన

# నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్

### గిరిజన సంఘాల వినతి పట్ల కమిషన్ సానుకూల స్పందన
### త్వరలో నూతన మేయర్ ఎన్నిక కు నోటిఫికేషన్ అవకాశం ?



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ నూతన మేయర్ ఎన్నికపై త్వరలో నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా విజయవాడలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్, రాష్ట్ర గిరిజన సంఘం ఐక్యవేదిక నాయకులు గురువారం ఆమెను కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరు కార్పొరేషన్ లో గిరిజన మేయర్ కు జరిగిన అన్యాయాన్ని వివరించారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని ఎన్నికల కమిషన్ కు తెలిపారు.తక్షణం ఎన్నికలు జరపాలని ఆమెను కోరారు, గిరిజన సంఘాల వినతి పట్ల ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని సానుకూలంగా స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కమిషన్ ని కలిసిన వారిలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు మనపాటి నవీన్, ఆంధ్రప్రదేశ్ యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి, కంభం ఉదయ్ కుమార్, నెల్లూరు జిల్లా గిరిజన సంఘ ఐక్యవేదిక నాయకులు తలపల జయవర్ధన్ ఇతర నాయకులు ఉన్నారు.

## శ్రీ సరస్వతి పాఠశాల విద్యార్థి ప్రతిభ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అపస్మా ఆధ్వర్యంలో నెల్లూరులో నిర్వహించిన ప్రతిభా పరీక్షలో వింజమూరులోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థి కిరణ్ కుమార్ తమ ప్రతిభను చాటారు. పాఠశాలస్థాయిలో ప్రథమర్యాంకును సాధించి ప్రోత్సాహ బహుమతిని పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలు అంకిరెడ్డి బహుమతిని అందిస్తూ భవిష్యత్తులో పోటీ పరీక్షలలో పాల్గొని అత్యుత్తమ ర్యాంకులను పొందాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ప్రతిభా పరీక్షలో ప్రతిభ చూపిన

# రవి పాఠశాల విద్యార్థులు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో అపస్మా ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి ప్రతిభా పరీక్షలలో వింజమూరులోని రవి పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఆ పోటీ పరీక్షలో బెల్లం విధులాక్షిత 12వ ర్యాంకును, భూమిరెడ్డి లౌక్య 22వ ర్యాంకును సాధించి తన ప్రతిభను చాటారు. ఈ పోటీలకు జిల్లాలోని 143 పాఠశాలల నుండి 450 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో మా పాఠశాల చెందిన విద్యార్థులు ర్యాంకులు సాధించడం సంతోషదాయకమని పాఠశాల యాజమాన్యం గుండా శ్రీనివాసరావు, నూతలపాటి మహేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. భవిష్యత్తులో గొప్ప పోటీ పరీక్షలలో పాల్గొని ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆశీర్వదించారు.

# పేద కుటుంబాల ఆరోగ్యానికి భరోసాగా సీఎం సహాయనిధి

**ఆత్మకూరులో నేటివరకు 6.18 కోట్లు : మంత్రి ఆనం**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పేదకుటుంబాల ఆరోగ్యానికి సిఎం సహాయనిధి ఎంతో ఆసరాగా, భరోసాగా ఉందని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరులోని ఆర్‌అండ్‌బి అతిథిగృహం వద్ద నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 67మందికి 39 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదప్రజల అత్యవసర వైద్యసేవల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేస్తున్నారని వెల్లడించారు. అత్యతవసర సమయాల్లో అనారోగ్యానికి గురైన పేదప్రజలు మనరాష్ట్రంలో, ఇతర రాష్ట్రంలోని కార్పోరేట్ వైద్యశాలల్లో వైద్య చికిత్సలు పొందితే ఆయా కుటుంబాలకు సిఎం సహాయనిధి నుండి ఒక్కో కుటుంబానికి లక్షలాది రూపాయల ఆర్థికసాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉదారంగా నిధులు మంజూరుచేస్తూ ఆయా కుటుంబాలకు అందిస్తున్నారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోనే కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నేటి వరకు 640 మందికి 6.18కోట్ల రూపాయల సిఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేశామని రామనారా యణరెడ్డి వెల్లడించారు. పేదల సంక్షేమంతోపాటు వారి ఆరోగ్యభద్రతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన తెలిపారు. అందరికీ వైద్యం అందించేలా హాస్పిటల్స్ ద్వారా నాణ్యమైన వైద్యసేవలందిస్తున్నామని, ఉచితంగా సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో వైద్యం, ఆపరేషన్లు చేయిస్తున్నామని, దాంతో పాటు అనారోగ్యంతో వివిధ హాస్పటల్స్‌లో చికిత్సపొందే పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధుల నుండి ఆర్థికసాయమందిస్తున్నామని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో సిఎం సహాయనిధులు రికార్డు స్థాయిలో మంత్రి ఆనం మంజూరు చేయించారంటూ ఆయా కుటుంబాలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తంచేస్తూ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# ఆత్మకూరులో రూ.7 కోట్లతో అభివృద్ధి పనులు

**కౌన్సిల్ సమావేశంలో 105 పనులకు ఆమోదం - 125 దుకాణ గదుల రెన్యువల్ - రికార్డుస్థాయిలో నిధులన్న 'సూరా'**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 23 వార్డుల్లో సిమెంటురోడ్లు, కల్వర్టులు, సైడుకాలువలు తదితర అభివృద్ధిపనుల నిర్మాణాలకు 7కోట్ల రూపాయలతో కౌన్సిల్‌లో ఆమోదించారు. గురువారం మున్సిపల్ కార్యాలయ సమావేశమందిరంలో చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ అధ్యక్షతన కమీషనర్ సి.గంగా ప్రసాద్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. 32అంశాల అజెండాతో సమావేశం నిర్వహించగా అన్నింటికి సమావేశంలో పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలుపుతూ తీర్మానించారు. మున్సిపాలిటీలోని కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, మున్సిపల్ బస్టాండు, నెల్లూరుపాళెం సెంటర్‌లలో వివిద దుకాణాల కోసం గదులను గతంలో కేటాయించిన వారికే మరో 3 సంవత్సరాలు రెన్యువల్ చేస్తూ తీర్మానించారు. సిమెంటు రోడ్లు, కల్వర్టులు, సైడుకాలువలు, బైపాస్‌రోడ్డుపై డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ తదితర 105 అభివృద్ధి పనులను చేసేందుకు ప్రభుత్వం నుండి వచ్చిన దాదాపు7కోట్ల రూపాయల నిధులను కేటియించేలా ఆమోదించి తీర్మానం చేశారు. ఈ సందర్భంగా 13వ వార్డు కౌన్సిలర్ టి.తిరుపతమ్మ మాట్లాడుతూ.. తమ వార్డులో గత ప్రభుత్వ హయాంలోనే సుందరీకరణ కార్యక్రమంలో భాగంగా ఒక పార్కుకు నిధులు మంజూరు చేశారని, అయినా ఈనాటికీ పనులు ప్రారంభించలేదని, తాను ఈవిషయమై పలుదపాలుగా కౌన్సిల్ సమావేశం దృష్టికి తెచ్చానని, వినతి పత్రాలు సమర్పించానని, ఈవిషయమై చర్యలు తీసుకోవాలని కోరారు. కమీషనర్ గంగాప్రసాద్ మాట్లాడుతూ గతంలో మంజూరైన పార్కుకు నిధులు కేటాయించబడలేదని, పార్కు ఏర్పాటుకు నిర్ణయం మాత్రమే తీసుకున్నారని, రానున్న సమావేశంలో చర్చించి నిధుల అవకాశాన్నిబట్టి పార్కు నిర్మాణానికి చర్యలు తీసుకునేందుకు యత్నిస్తామని పేర్కొన్నారు. కమీషనర్ గంగాప్రసాద్ మాట్లాడుతూ.. ప్రస్థుతానికి మంజూరైన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టేలా నిర్ణయించామని, త్వరలోనే మరిన్ని నిధులు మంజూరు కానున్నాయని, అవసరమైన అభివృద్ధి పనులు చేపడతామని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి ప్రసంగిస్తూ ఆత్మకూరు మున్సిపాలిటీ చరిత్రలో నాటి పాలకులు అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోలేదని, నేటి రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రికార్డుస్థాయిలో నిధులు సాధించారని పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీని అన్ని విదాలా అభివృద్ధి పరచాలన్న సంకల్పంతో ఆనం రామనారాయణరెడ్డి మున్సిపల్ అభివృద్ధికి నిధులు సాధిస్తున్నారని, మున్సిపల్ పరిధిలోని నిలిచి పోయి ఉన్న స్టేడియం నిర్మాణానికి 1.8కోట్ల రూపాయలు మంజూరు చేయించారని, నగరవనం ఏర్పాటుకు 1.4 కోట్ల రూపాయలు మంజూరు చేయించారని, నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారి నుండి ఆత్మకూరు పట్టణంలో కి వచ్చే బైపాస్‌రోడ్డు విస్తరణ, సెంట్రల్‌లైటింగ్, డివైడర్లు, వాకింగ్‌ట్రాక్స్ ఏర్పాటుకు దాదాపు 9కోట్ల రూపాయలు మంజూరు చేయించారని, పనులు కూడా జరుగుతున్నాయని, అవసరమైన నిధులను ఇంకా మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటున్నారని భాస్కర్‌రెడ్డి వెల్లడించారు. అభివృద్ధి అంటేనే ఆనం అనే నానుడి మళ్ళీ నిజమౌతుందని, ఆయన చూపుతున్న శ్రద్ధ, చేస్తున్న ప్రయత్నాలతో ఆత్మకూరు మున్సిపాలిటీ అన్నివిదాలా అభివృద్ధి చెంది ఆదర్శంగా రూపుద్దికోబోతుందని సూరా పేర్కొన్నారు. ఈసమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు షేక్ గౌస్‌బాషా, మాదాల శ్రీనివాసులునాయుడు, కొప్పోలు రమాదేవి, దగ్గుమాటి శివకోటారెడ్డి, పొడమేకల పెంచలయ్యయాదవ్, షేక్ మహబూబ్‌బాషా, గంధళ్ళ వేణు, పి.రాధిక, కోడూరు కౌసల్యమ్మ, చెరుకూరు కామాక్షయ్యనాయుడు, సయ్యద్ నౌషాద్‌బేగమ్, తుమ్మల త్రివేణి, నోటి విజయజ్యోతి, దిల్షాద్‌బేగమ్, మున్సిపల్ ఏయి ఎం.శ్రీనివాసులురెడ్డి, టిపివో దేవానంద్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నూతన డ్రైనేజీ ఏర్పాటుకు పరిశీలన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలో నూతన డ్రైనేజీ ఏర్పాటు చేసేందుకు ఎంపీపీ వనిపెంట హైమావతి శ్రీకారం చుట్టారు. గురువారం వింజమూరు గ్రంథాలయ సమీపంలోని మెయిన్ రోడ్డు నుండి గంగ మిట్టలోని వైశ్య బజారు వరకు సుమారు కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ఈ డ్రైనేజీని నుడా ఏఈ మనోహర్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మసూద్, పిఆర్‌ఏఈ మండల సర్వేయర్ రవి, డిప్యూటీ ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి రామారావు, పట్టణ అధ్యక్షులు గురజాల గోపిలతో కలిసి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, మంచాల శ్రీనివాసనాయుడు, కోడూరు నాగిరెడ్డి కర్ణం శ్రీనివాసులు నాయుడు పరిశీలించారు. సుమారు 7 అడుగుల వెడల్పుతో సుమారు కిలోమీటర్ దూరం ఈ కాలువ నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వింజమూరు మండలంలో పర్యటన సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య డ్రైనేజీ అని గుర్తించి అప్పట్లోనే తాను ఎమ్మెల్యేగా ఎన్నికైతే నియోజకవర్గంలోని అన్ని మండలాలలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి మురుగునీరు బయటకు తరలించే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం వింజమూరు పట్టణంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను దృష్టిలో ఉంచుకొని నుడా ద్వారా మంజూరైన సుమారు 87 లక్షల రూపాయలు, మరో 30 లక్షలు పైచిలుకు మండల పరిషత్ నిధులను వినియోగించి ఈ డ్రైన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## 12న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం కొత్తూరు శ్రామిక నగర్ సిఐటియు ఆటో స్టాండ్ వద్ద ఫిబ్రవరి 12వ తేదీ జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్, పెంచల నరసయ్యలు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని, కార్మికులు సాధించుకున్న 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా చేయడం చాలా దుర్మార్గం.. కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రూరల్ కార్యదర్శి కొండ ప్రసాద్, కార్యదర్శి వర్గ సభ్యులు కట్ట సతీష్, రూరల్ కమిటీ సభ్యులు కండే కోటేశ్వరరావు పాల్గొని తన సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సురేష్, రూరల్ అధ్యక్ష కార్యదర్శులు లవన్ పెంచలయ్య,స్టాండ్ కార్యదర్శి హమీద్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత సీజన్లో రైతులకు యూరియా ఇబ్బందులు లేకుండా చేసేందుకు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ ఎప్పటికప్పుడు అవసరమైన యూరియాను అందిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల నుండి సుమారు 100 మంది రైతుల యూరియా కోసం రాగా సుమారు 18 టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో ఏ రైతు యూరియా కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో రైతు సంక్షేమాన్ని కోరుకొని రైతు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో తక్షణ కర్తవ్యంగా భావించి అవసరమైన ఎరువులు తెప్పించి వారికి అందజేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో రైతులకు అవసరమైన ఎరువులు తెప్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ సీఈఓ మేకల రమణయ్య కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# జీర్ణ సమస్యలను నిర్లక్ష్యం చేయకండి

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నేటి ఉరుకుల పరుగుల జీవితంలో గ్యాస్, ఎసిడిటీ, పొట్ట నొప్పి వంటి లక్షణాలను సాధా రణమైనవిగా భావించి వదిలేయడం ప్రమాదకరం. ఇవి భవిష్యత్తులో తీవ్రమైన వ్యాధులకు సంకేతాలు కావచ్చని మెడికవర్ హాస్పిటల్స్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. మనోజ్ కుమార్ తెలిపారు. ప్రధాన సమస్యలుగా గ్యాస్ట్రైటిస్, అల్సర్లు, ఐబిఎస్, ఫ్యాటీ లివర్, జిఈఅర్డి వంటి వ్యాధులు యువతలో కూడా పెరుగుతున్నాయి. వీటికి ప్రధాన కారణాలు సమయానికి భోజనం చేయకపోవడం, జంక్ ఫుడ్, ఒత్తిడి, మద్యం, ధూమపానం, వైద్యుల సలహా లేకుండా వాడే పెయిన్ కిల్లర్స్. నిర్లక్ష్యం చేస్తే అల్సర్లు, కాలేయ వ్యాధులు, రక్తహీనత, చివరికి క్యాన్సర్‌కు దారితీసే అవకాశం ఉంది అని తెలిపారు. ముందస్తు జాగ్రత్తగా పీచు పదా ర్థాలు ఉన్న ఆహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం, వ్యాయామం చేయడం అవసరమన్నారు. తరచూ వాంతులు, బరు వు తగ్గడం, మలంలో రక్తం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే నిపుణులను సంప్రదిం చి ఎండోస్కోపీ లేదా ఇతర పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.

# మహిళల సంక్షేమం, స్వయం ఉపాధి లక్ష్యంగా ప్రభుత్వ కార్యక్రమాలు

**మహిమలూరులో శిక్షణా శిబిరం ప్రారంభం : ఆర్డీవో పావని**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మహిళల సంక్షేమం, వారికి స్వయం ఉపాధి కల్పన, ఆర్థికవెసులుబాటు కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలుచేస్తుందని ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం మహిమలూరులో డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో మహిళలకు అరటినారతో వివిద రకాల వస్తువులు తయారుచేసేలా శిక్షణా కార్యక్రమాన్ని ఆర్డీవో ప్రారంభించగా డిఆర్‌డిఏ పి.డి నాగరాజకుమారి అతిధిగా హాజరయ్యారు. అరటినారతో వివిద రకాలబుట్టలు, పూల సజ్జలు, ఫ్లవర్‌వాజ్‌లు తయారుచేసేలా 30మంది మహిళలకు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో పావని ప్రసంగిస్తూ ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఉద్యోగావకాశాలతోపాటు స్వయం ఉపాధి అవకాశాలు పొందాలన్న లక్ష్యంగా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను కూడా అమలుచేస్తుందన్నారు. మహిళలకు ఈ కార్యక్రమం ఎంతో సదవకాశమన్నారు. పొదుపు మహిళలేకాకుండా ఇతర మహిళలు కూడా ఈశిక్షణ పొందే అవకాశం ఉంటుందని, శిక్షణ పొందేవారికి మధ్యాహ్నం భోజనవసతితో పాటు రోజుకు 50రూపాయల స్టైఫండ్ కూడా లభిస్తుందని ఆర్డీవో పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పావని కోరారు. డిఆర్‌డిఏ ప్రాజెక్ట్‌డైరెక్టర్ నాగరాజకుమారి ప్రసంగిస్తూ తమ శాఖ ఆధ్వర్యంలో మండలాల్లో వెలుగు ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు తక్కువ వడ్డీతో రుణసౌకర్యం కల్పిస్తుందన్నారు. దాంతో వారు చిరువ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగించేలా చర్యలు తీసుకుంటున్నామని, దాంతోపాటు వివిదరకాల వస్తువులను తయారుచేసేలా శిక్షణ ఇస్తున్నామన్నారు. మహిమలూరులో అరటినారతో పలురకాల వస్తువులను తయారుచేసే శిక్షణ ప్రారంభించామని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మహిళలు తయారుచేసే వస్తువుల మార్కెటింగ్‌కు కూడా చర్యలు తీసుకుంటామని, ఎగ్జిబిషన్‌లలో ప్రదర్శించే ఏర్పాట్లు చేస్తామని నాగరాజకుమారి పేర్కొన్నారు. ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి ప్రసంగిస్తూ తమ కూటమి ప్రభుత్వం మహిళాభ్యుదయానికి పెద్ద పీటవేస్తుందని, మహిళల సంక్షేమానికి అనేక పథకాలు అమలుచేస్తుందన్నారు. స్వయంసహాయక సంఘాల ద్వారా మహిళల ఆర్థిక వెసులుబాటు కల్పిస్తుందన్నారు. దాంతోపాటు మహిళలు కుటీర పరిశ్రమలాగా వివిద రకాల వస్తువులు తయారుచేయడంలో శిక్షణ ఇస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వేణుగోపాల్‌రెడ్డి కోరారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ద్వారా మహిళలకు మరిన్ని కార్యక్రమాలు లభింపజేస్తామని కేతా పేర్కొన్నారు. ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్రంలో 50శాతంగా ఉన్న మహిళలకు తమ ప్రభుత్వం విద్య, ఉద్యోగం, ఉపాధి కోసం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వారికోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తుందన్నారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు వారి స్వయం ఉపాధికి మంచి అవకాశం అని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని బుజ్జిరెడ్డి కోరారు.

**స్వచ్ఛరధం ప్రారంభం :**

మహిమలూరులో స్వచ్ఛరధాన్ని ఆర్డీవో, డిఆర్‌డిఏ పిడి, ఎంపిపి తదితరులు ప్రారంభించారు. స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం, ప్లాస్టిక్ నిషేధం కార్యక్రమంలో భాగంగా ఈ స్వచ్ఛ రధాన్ని ప్రారంభించారు. ప్రజలు తమ ఇళ్ళలో వినియోగించే ప్లాస్టిక్ వస్తువులను వినియోగానంతరం వాటిని ఒక బ్యాగ్‌లో నిలువచేసి స్వచ్ఛరధంకు అందజేస్తే వారు ఆవిలువకు తగ్గ గృహోపకరణాలను అందజేస్తారని, తద్వారా పారిశుధ్యం, పర్యావరణం మెరుగవుతుందని వారు పేర్కొన్నారు. గ్రామస్థులందరూ తప్పకుండా తమ వ్యర్థంగా ఉండే ప్లాస్టిక్ వస్తువులను స్వచ్ఛరధంకు అందజేసి తగిన ప్రతిఫలంగా అవసరమైన వస్తువులను పొందాలన్నారు. ఇది ఎంతో మంచి కార్యక్రమమని వారు వివరించారు. కార్యక్రమంలో వెలుగు ఏపివో హరి, టీడీపీ నాయకులు వల్లూరు వెంకటరమణారెడ్డి, మద్దినేని నారాయణ, మద్దినేని శ్రీనివాసులు, ఎం.రామారావు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ఆత్మకూరు నుండి ఛలో పోతిరెడ్డిపాడు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు ఛలో పోతిరెడ్డిపాడు కార్యక్రమాన్ని అందరం సమిష్టిగా విజయవంతం చేద్దామని ఆత్మకూరుకు చెందిన పలువురు వైసిపి నాయకులు బుధవారం ఆత్మకూరు పట్టణంలోని మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఛలోపోతిరెడ్డిపాడు కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించగా గురువారం ఆపార్టీ శ్రేణులు పోతిరెడ్డిపాడులో జరగనున్న బహిరంగసభకు అశేషంగా తరలివెళ్ళారు. ప్రత్యేక వాహనాల్లో వారంతా పోతిరెడ్డిపాడుకు తరలివెళ్ళారు. నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, వైసిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, జిల్లా వైసిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి పులిమి రమేష్‌రెడ్డి, వైసిపి టిఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెట్టుకూరు సుబ్బారెడ్డిలు ప్రసంగించారు. వైసిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన రాయలసీమ ఎత్తిపోతల పథకంను నేటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలిపివేశారని, రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలను ఎండబెట్టాలన్న కీతనిశ్చయంతో ఆయన ఉన్నట్లుగా ఉందని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు చేపట్టి 80శాతం పనులు పూర్తిచేశారని వారు పేర్కొన్నారు. ఈప్రాజెక్టు పూర్తయితే 3 టిఎంసిల నీటిని వాడుకునే అవకాశం ఉంటుందన్నారు. అప్పట్లో పనులు జరుగుతున్న సమయంలో కూడా టిడిపి నాయకులు ప్రాజెక్టు పనులు ఆపేందుకు యత్నించారంటూ వారు గుర్తుచేశారు. రాయలసీమ వాసి అయిన చంద్రబాబునాయుడు రాయలసీమ ప్రాంతానికి ద్రోహం చేశారని, తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చీకటి ఒప్పందం చేసుకొని రాయలసీమ లిఫ్ట్‌ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపారని వారు విమర్శించారు. ఈచర్యలు రైతాంగానికి, రాయలసీమ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయమన్నారు. రీయలసీమ ప్రాంతానికి రావాల్సిన సాగునీటి వాటా కోసం హక్కుల కోసం వైసిపి నిరంతర పోరాటాలు చేస్తామని వారు పేర్కొన్నారు. అధికార ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తిచేసేందుకు గాను తమ పార్టీ ఆధ్వర్యంలో పోతిరెడ్డిపాడు భారీ బహిరంగసభకు తరలివెళ్ళారు. ప్రతాప్‌రెడ్డి, ప్రసన్నలక్ష్మి, వెంకటేశ్వర్లు, రమేష్‌రెడ్డి, సుబ్బారెడ్డిలు ఇచ్చిన పిలుపుమేరకు కార్యక్రమంలో వైసిపి ఇసి సభ్యులు కూనం సుధాకర్‌రెడ్డి, వైసిపి మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, పట్టణ వైసిపి ఉపాధ్యక్షుడు అంద్రా సుబ్బారెడ్డి, నాయకులు తోడేటి మణి, ఇందూరు సురేంద్రరెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు కల్పనారెడ్డి, పట్టణ యువత అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రెడ్డి, పట్టణ మైనారిటి అధ్యక్షుడు మీరామొహిద్దీన్, సోషల్ మీడియా నాయకులు జి.బాలఅంకయ్య, పి.వెంగళరెడ్డి, ఏడెం పెంచలరెడ్డి, శ్రీనివాసులు నాయుడు, పద్మారెడ్డి, మోహన్‌రెడ్డి, వైసిపి నాయకులు జమ్రు, మస్తాన్‌వలీ, ఖాజామస్తాన్, షారూక్, నందవరం ప్రతాప్, వినోద్, యాకసిరి మల్లెంకొండయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, కొండా చినవెంకటేశ్వర్లు, బాలచెన్నయ్య, వెంకటేశ్వర్లు, గోవర్ధన్, గడ్డం దిలీప్, యల్లారెడ్డి,పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఉనికి కాపాడుకునేందుకే
# డైవర్షన్ పాలిటిక్స్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వైసిపి నాయకులు తమ పార్టీ ఉనికిని చాటుకునేందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆత్మకూరు నియోజకవర్గ జనసేన నాయకుడు పసుపులేటి శ్రీరామ్ విమర్శించారు. కృత్రిమ నెయ్యి తయారుచేసి దాంతో తిరుమల ప్రసాదంగా చేసిన వైసిపి అంబటి రాంబాబుతో రాజకీయం కాపుసామాజిక వర్గంపైకి డైవర్ట్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టి ప్రజాసమస్యలు గాలికొదిలి పరామర్శలయాత్రలతో పబ్బం గడుపుకోజూస్తున్నారని ఆయన విమర్శించారు. వైసిపి పాలన వద్దనే ప్రజలు రాష్ట్రంలో 11సీట్లకే పరిమితం చేశారని ఆయన పేర్కొన్నారు. తప్పు ఒప్పుకోకుండా మళ్ళీ తప్పు చేస్తూ ఆంధ్రప్రదేశ్‌లో సక్రమంగా పరిపాలన సాగుతున్న సమయంలో ప్రతిపక్ష స్థానంకూడా లేని వైసిపి నాయకులు తమ పార్టీ ఉనికికోఐసం విఫలయత్నాలు చేస్తున్నారని శ్రీరామ్ విమర్శించారు.

## లెప్రసీ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని నవాబుపేట ఎంసిహెచ్‌ఎస్ చిన్న బాలయ్య పాఠశాలలో నెల్లూరు జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ ఎస్కే ఖాదరవల్లి ఆధ్వర్యంలో స్పర్శ లెప్రసీ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా లెప్రసీ వ్యాధి పట్ల విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో డిఎల్‌ఎటిఓ డాక్టర్ ఎస్కే ఖాదరవల్లి మాట్లాడుతూ.. లెప్రసీ వ్యాధి ఎలా వస్తుంది, దాని లక్షణాలు, లెప్రసీ వ్యాధులకు ప్రభుత్వం వారు అందిస్తున్న చికిత్స విధానం గురించి విద్యార్థుల లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వెంకట యూగళ, డిపిఎమ్ఓ డాక్టర్ సుబ్బయ్య, ఎంపిహెచ్‌ఎస్, కో–ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల నిరసన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి, కార్యకర్తల వేతనాలకు సంబంధించి ఏలాంటి నిధులు కేటాయించకపోవడం పట్ల గురువారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు రజియాబేగం మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్యకర్తలు, ఆయాలకు వేతనాలు చెల్లించాలన్నారు. ఆయాల పదోన్నతులకు సంబంధించి నిర్దిష్టమైన మార్గదర్శకాలను అమలు చేయాలన్నారు. మే మాసం పూర్తిగా వేసవి సెలవులు ప్రకటించాలన్నారు. కార్యకర్తలు, ఆయాల ఎంపికలో రాజకీయ నాయకుల సిఫార్సులు పక్కనబెట్టి అర్హులైన వారికి ఇవ్వాలన్నారు. త్వరలో జరగనున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో అంగవాడీలకు పెద్దపీట వేయాలన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాయబ్, గడ్డం నాగేశ్వరరావు, శ్రీనివాసులు, రమాదేవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సులభ రీతిలో భోదన చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిసారించి సులభ రీతిలో భోదన చేయాలని పల్లెపాడు ఉపాధ్యాయ శిక్షణ కేంద్ర అధ్యాపకుడు షేక్ షఫీఉల్లా పేర్కొన్నారు. గురు వారం పట్టణంలోని ఆదర్శ నార్త్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల పఠనా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు సులభరీతిలో బోధన చేయాలన్నారు. ప్రతి డైట్ ఆధ్యాపకుడు రెండు మండలాలను దత్తత తీసుకున్నామని, అందులో భాగంగానే పాఠశాలలను సందర్శిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దొంతాలి గ్రామంలో పొలం పిలుస్తుంది



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం దొంతాలి గ్రామంలో గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారిని సత్యవాణి, శాస్త్రవేత్త డాక్టర్ పరమశివ, నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీదేవి, రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి రామ్మోహన్, నెల్లూరు వ్యవసాయ అధికారి ఎస్‌వి నాగమోహన్ పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. తక్కువ పెట్టుబడుతూ అధిక దిగుబడులు ఎలా సాధించాలి.. భూసార పరీక్ష అనుగుణంగా ఎరువులు ఎలా వేసుకోవాలి.. అనే విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే వ్యవసాయ శాస్త్రవేత్త పరమశివ మాట్లాడుతూ.. వరిలో వచ్చే చీడపీడల గురించి వివరించి నివారణ చర్యలు గురించి వివరించారు. కార్యక్రమంలో గిరిజనకాలనీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

- ఎన్‌టిఆర్ హయాంలో ప్రాజెక్టుల ఏర్పాటుకు శ్రీకారం
- గత వైసీపీ హయాంలోనే రాయలసీమకు తీరని ద్రోహం
- రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై వైసీపీ దుష్ప్రచారం సరికాదు
- టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చెంచల బాబు యాదవ్

### సాగునీటి ప్రాజెక్టులకు

# ఊపిరిపోసిన ఘనత చంద్రబాబుదే !



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** దేశానికి వెన్నెముక లాంటి వ్యవసాయ రంగం అభివృద్ధికి ముందు చూపుతో సాగునీటి ప్రాజెక్టుల ఏర్పాటుకు బీజం వేసిన ఎన్టీఆర్ ఆశయ బాటలో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు వేగవంతం చేసి ఊపిరి పోసిన ఘనతను దక్కించుకున్నారని మాజీ జడ్పీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మైపాడు గేట్ ప్రాంతంలో ఉన్న తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చెంచల బాబు యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేకించి రాయలసీమలోని చెరువులు జలకళతో ఉట్టి పడుతూ నిండుకుండలను తలపిస్తున్నాయని తెలిపారు. అయితే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అంశంపై వైసీపీ నాయకులు నానా యాగీతో రాద్ధాంతం చేస్తూ దుష్ప్రచారాలకు పాల్పడుతుండడం సరైన విధానం కాదన్నారు. కరువు ప్రాంతమైన రాయలసీమలో పరిధిలో ఉన్న అన్ని జిల్లాల రైతాంగానికి సమృద్ధిగా సాగునీరు అందించే ఉద్దేశంతో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రాజెక్టుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని.. ఎన్టీఆర్ ఆశయాలకు ఊపిరి పోస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాగునీటి ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళుతున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 మాసాల్లో రాయలసీమ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి కొరకు రూ 12,500 కోట్లు ఖర్చు చేసిందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల నేడు రాయలసీమ పరిధిలో ఉన్న చెరువులు ప్రాజెక్టులు సైతం జలకళ ను సంతరించుకున్నాయని ఆయన తెలిపారు. దాదాపు 446 టీఎంసీల సామర్థ్యం లక్ష్యం కాగా ఇప్పటివరకు 366 టీఎంసీల నీరు రాయలసీమ ప్రాజెక్టుల్లో నిల్వ ఉందన్నారు. గత ఐదేళ్ల జగన్ ప్రభుత్వ హయాంలో రాయలసీమ ప్రాజెక్టులకు గేట్లు పెట్టి తీరని ద్రోహం చేసిందన్నారు. దీనిని బట్టి రాయలసీమ ఎత్తిపోతల పథకం పై వైసీపీ ప్రభుత్వానికి ఏ మేరకు చిత్తశుద్ధి ఉందోనన్న విషయం స్పష్టంగా తెలుస్తోందన్నారు. రాయలసీమలోని తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు, నగిరి, వెలుగోడు, బ్రహ్మ సాగర్, చత్రపతి ఇలా ప్రతి ప్రాజెక్టు వెనుక నాటి ఎన్టీఆర్.. నేటి చంద్రబాబునాయుడు దృఢ సంకల్పబలంతో కూడిన సామర్థ్యాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా రాయలసీమ ఎత్తిపోతలపై వైసీపీ చేస్తున్న అర్థరహిత ఆరోపణలను మానుకోవాలని ఆయన సూచించారు.

## ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని సీపీఎం ధర్నా



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** 2005 ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, విబి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం నెల్లూరు రూరల్ మండలం ప్రజా పరిషత్ పరిపాలనాధికారి శైలేంద్ర కుమార్‌కి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కామ్రేడ్ మాదాల వెంకటేశ్వర్లు, ఆలూరి తిరుపాలు, పి.జనార్ధన్‌లు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో వలసలను నివారించేందుకు కోసం పని హక్కు గ్యారంటీ కలిగిన 2005 ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, రాష్ట్ర ప్రభుత్వాలపై భారాలు మోపుతూ గ్రామపంచాయతీల హక్కులను హరించి వేయాలని చూస్తున్న , ఉపాధి పనికి నిధులను తగ్గించి నిర్వీర్యం చేయాలని చూస్తున్న జి రాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ సభ్యులు ఎంవి రమణ, పాదర్తి మస్తానయ్య, గుంటి నాగరాజు, పర్చూరు ప్రభాకర్, గుడి రవీంద్ర, ముత్యాల నాగయ్య, వెంకటసుబ్బయ్య, గడ్డం వెంకటేశ్వర్లు శ్రీపతి దయాకర్, దువ్వూరు జితేంద్ర బాబు, శ్రీపతి వెంకటశేషయ్య ఎస్.కె నజీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం పాత పద్ధతిలోనే కొనసాగించాలి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పాత పద్ధతిలోనే కొనసాగించాలని, పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ చట్టం అమలు పరచాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) నెల్లూరు నగర కమిటీ, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో గురువారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు,రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్‌లు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుండి ఇతర జిల్లాలకు రాష్ట్రాలకు పని లేక కుటుంబాలు వలసలు వెళ్ళేటటువంటి పరిస్థితిని అరికట్టడానికి ఉపాధి హామీ చట్టం ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లు బడా పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసం తక్కువ జీతాలు, కూలీలకు శ్రామికులు దొరకాలనే దురుద్దేశంతో ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే చర్యలకు కేంద్ర ప్రభుత్వం పూనుకున్నదని అన్నారు. 90% కేంద్ర వాటా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని 60 శాతానికి తగ్గించి బడ్జెట్లో నిధులు కేటాయింపు తగ్గించి పూర్తిస్థాయిలో ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. తక్షణమే భారత పద్ధతిలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని మహాత్మా గాంధీ పేరును యధాప్రకారం నుంచి పట్టణ ప్రాంతాలలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ బి,కే పెంచల నరసయ్య,షేక్ అబ్దుల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## వీఎస్‌యూ పరిధిలో డిగ్రీ పరీక్షల ప్రారంభం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలల్లో జనవరి 2026 డిగ్రీ మొదటి సెమిస్టర్ (రెగ్యులర్ అండ్ సప్లిమెంటరీ) పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. గురువారం నిర్వహించిన పరీక్షకు 376 మంది నమోదు కాగా, 346 మంది హాజరయ్యారు. 30 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.

## అమరావతికి కదలిన సాగునీటి కమిటీల అధ్యక్ష, ఉపాధ్యక్షులు




**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలోని సాగునీటి కమిటీలకు సంబంధించిన అధ్యక్ష ఉపాధ్యక్షులు గురువారం అమరావతికి ప్రత్యేక బస్సులలో తరలి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మునగాల తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో వీరంతా బయలుదేరారు. ఈ సందర్భంగా తిరుమలరెడ్డి మాట్లాడుతూ రాబోయేకాలంలో మన నీరు-మన భవిష్యత్తు విషయంపై అవగాహన కోసమే ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారన్నారు. ఆధునిక టెక్నాలజీ, సాగునీటి ఆవశ్యకత వంటి విషయాలపై సమావేశం జరుగుతుందన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో జలదంకి మండలం నుంచి ప్రతి ఒక్క సాగునీటి కమిటీల బాధ్యులు అమరావతికి కదలడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ మాల్యాద్రి, సోమశిల ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు పులుగుంట మధుమోహన్ రెడ్డి, చిన్న క్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ సాగునీటి కమిటీ చైర్మన్ పూనూరు భాస్కర్ రెడ్డి, హనుమకొండపాలెం చెరువు చైర్మన్ వంటేరు జయచంద్రారెడ్డి, చోడవరం ఎర్ర చెరువు చైర్మన్ జాజుల శివరామయ్య యాదవ్, వైస్ చైర్మన్ యలవల వెంకట శేషయ్య, ఊర చెరువు చైర్మన్ సూరే శ్రీనివాసరెడ్డి, ఊర చెరువు వైస్ చైర్మన్ తిక్క నాగేశ్వరరావు, జలదంకి చెరువు చైర్మన్ గంటా సుబ్బానాయుడు, సొసైటీ డైరెక్టర్ ముచ్చాల మధుసూదన్ రెడ్డి, చెరుకూరు శ్రీనివాసులు, మండలంలోని చెరువుల చైర్మన్లు, వైస్ చైర్మన్లు తరలి వెళ్లారు.

## డిజిటల్ విప్లవానికి బడ్జెట్

# 2026-27 బలమైన పునాది

### చిలక డిజిటల్ సొల్యూషన్స్ ఎండీ చిలక ప్రవీణ్ కుమార్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026-27 కేంద్ర బడ్జెట్ భారతదేశాన్ని గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కీలక మైలురాయిగా నిలుస్తుందని చిలక డిజిటల్ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్, ఏఐ టెక్ నిపుణుడు చిలక ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. బడ్జెట్‌పై స్పందించిన ఆయన మాట్లాడుతూ.. ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు 2047 వరకు పన్ను రాయితీలు కల్పించడం ద్వారా క్లౌడ్ మౌలిక సదుపాయాల రంగంలో భారీ విదేశీ పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉందన్నారు. ఇది డిజిటల్ సొల్యూషన్స్ సంస్థలు, డిజైన్ ఎకోసిస్టమ్‌కు కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు. సెమీకండక్టర్ రంగంలో భారత్ సెమీకండక్టర్ మిషన్ 2.0 ద్వారా తయారీతో పాటు డిజైన్ ఎకోసిస్టమ్, టాలెంట్ అభివృద్ధిపై దృష్టి పెట్టడం స్వదేశీ చిప్ డిజైనింగ్‌కు దోహదపడుతుందని తెలిపారు. అలాగే డేటా సెంటర్లకు ప్రతిపాదించిన 15 శాతం సేఫ్ హార్బర్ నిబంధన ఐటీ సేవల వ్యయాన్ని తగ్గించి భారత్‌కు గ్లోబల్ మార్కెట్‌లో పోటీ సామర్థ్యాన్ని పెంచుతుందని అన్నారు. ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీకి కేటాయింపులను రూ.40 వేల కోట్లకు పెంచడం మొబైల్, కంప్యూటర్ హార్డ్‌వేర్ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తుందని, దీని ప్రభావం సాఫ్ట్‌వేర్, డిజిటల్ కంటెంట్ రంగాలపై కూడా ఉంటుందని చిలక ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ఏ గడపలో సమస్య ఉండకూడదు

## జనసేన పార్టీ నాయకులు కిషోర్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఏ గడపలో సమస్య ఉండకూడదు కష్టాలకు సైంటిస్ట్ పొంగూరు నారాయణ వైరస్ పోగొట్టేందుకు శాస్త్రజ్ఞులు ఎలా పనిచేస్తున్నారో.. పేదరికం నిర్మూలించడానికి వారు శోధిస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పినట్టు చెత్తను, మన వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచే నిజమైన దేవతలు మున్సిపల్ కార్మికులని, ప్రమాదకర పరిస్థితుల్లోనూ వారు అంకితభావంతో శ్రమిస్తున్నారని జనసేన పార్టీ నాయకులు కిషోర్ గునుకుల, ఏఎంసీ డైరెక్టర్, వీర మహిళ విజయలక్ష్మీ గునుకుల అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమం కోసం ఏవిధంగా సమన్వయంతో పనిచేస్తున్నారో, అదే తరహాలో నెల్లూరు సిటీలో కూడా జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు పరస్పర సహకారంతో ప్రజాసేవలో మమేకమవుతున్నారు. చెక్కల కాల్వ సందు, గుర్రాల మడుగు సంఘం, 16వ డివిజన్, నెల్లూరు సిటీ ప్రాంతంలో దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు తెలియజేయడంతో, సమస్యను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందనగా టిడిపి సీనియర్ నాయకులు బ్రహ్మం గుప్తా,స్థానిక క్లస్టర్ ఇన్‌చార్జ్ యశ్వంత్, 16వ డివిజన్ నాయకులు కృష్ణారెడ్డి, సాయి తదితరులు, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల, ఏఎంసీ డైరెక్టర్ వీర మహిళ విజయలక్ష్మి గునుకుల, 16వ డివిజన్ నాయకులు నరహరి, 15వ డివిజన్ జనసేన నాయకులు విశ్వనాథ్ తదితరుల సమన్వయంతో ఆ ప్రాంతంలో దోమల మందు స్ప్రే చేయించి, బ్లీచింగ్ చల్లించి, కాలువల్లో ఆయిల్ బాల్స్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొంత ఇబ్బందికరమైన ప్రాంతాల్లో కూడా సమస్యలను పరిష్కరించేందుకు తెలుగుదేశం, జనసేన నాయకులు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం కలిసికట్టుగా పనిచేయాలని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ గారు సూచించారని, అదే మార్గంలో కొనసాగుతామని స్థానిక కూటమి నాయకులు పేర్కొన్నారు. సమస్యలేని గడప ఉండకూడదు" అన్న లక్ష్యంతో, ప్రతి గడప నుంచి సమస్యలను గుర్తించి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకుంటూ, ప్రతి సమస్యను తమదిగా భావించి కూటమి నాయకుల సహకారంతో ముందుకు సాగుతామని వారు తెలిపారు. ఇది మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో 16వ డివిజన్ నాయకులు నరహరి, 15వ డివిజన్ నాయకులు విశ్వనాథ్, జనసేన వీర మహిళలు ప్రవల్లిక, లక్ష్మీ, రెండవ డివిజన్ నాయకులు బాలు, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, తెలుగుదేశం నాయకులు యశ్వంత్, కృష్ణారెడ్డి, సాయి, అహ్మద్ తదితరులు, మున్సిపల్ అధికారుల సిబ్బంది, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యికి 'దుష్ట చతుష్టయమే' కారణం

- కల్తీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రజల డిమాండ్
- కల్తీ నెయ్యి వ్యవహారంపై కర్నాటి తీవ్ర ఆగ్రహం
- గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై విచారణకు విజ్ఞప్తి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంలో సురేంద్రనాథ్ సైంటిస్ట్ ఇంకో ఇద్దరు అప్రూవల్‌గా మారారని కల్తీ జరిగిందని, ఇందుకు దుష్ట చతుష్టయం అంటే కరుణాకర రెడ్డి, వైవి.రెడ్డి, ధర్మరెడ్డి, భాస్కర్ రెడ్డి ముఖ్య కారకులుగా అందరూ భావిస్తున్నారని, హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని, వీరిని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని, ఆ దేవదేవుడు తప్పుగా వ్యవహరించే వారిని శిక్షించాలని రాష్ట్ర ప్యానలిస్ట్ కర్నాటి ఆంజనేయరెడ్డి స్వామివారిని కోరుకున్నారు. నగరంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్ రెడ్డి అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ.. తొమ్మిది సార్లు వరుసగా ఒకే ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి బడ్జెట్ను ప్రవేశపెట్టడం ఎంతో గర్వకారణం, మన దేశాన్ని మూడో ఆర్థిక శక్తిగా చేస్తున్నారని, ఇది ఓట్ల బడ్జెట్ కాదని అని, ప్రత్యేకంగా మన ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి మన రాష్ట్రానికి ఎంతో గొప్ప మేలు జరుగుతుందని, మన కోస్టల్ కారిడార్ అభివృద్ధి జల మార్గాలు ఆంధ్రప్రదేశ్లో అనేక ఉద్యోగ అవకాశాలు ఎన్నో వేల కోట్లుతో ఖనిజాలు తవ్వకానికి కేటాయించారని, దానివల్ల ఉపాధి దొరుకుతుందని.. అరకులోని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తారన్నారు. అందుకు విదేశీ యాత్రికల వల్ల ఫారిన్ కరెన్సీ వస్తుందని, అలాగే మన పులికాట్ సరస్సు అభివృద్ధి చేయడం, దాంతోపాటు కంటైనర్ మ్యానుఫ్యాక్చరర్, రొయ్యలు చాపల ప్రాసెసింగ్కు సంబంధించిన ముడి సరుకుల దిగుమతి సుంకం మినహా యించడం లాంటి ఎన్నో చేశారన్నా రు. అలాగే వాజ్‌పాయ్ హయాంలో నదుల అనుసంధానం అనే కార్యక్ర మాన్ని మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు కృష్ణా గోదావరి పెన్నా నదులు అనుసంధానం చేయా లని, దానివల్ల రైతులకి ఎంతో మేలు జరుగుతుం దని, గోదావరి నది నుంచి కొన్ని వేల క్యూసెక్ నీళ్లు సముద్రంలో ఉదాహరణ కలిసిపోతున్నాయని, వరద సంబంధించిన ప్రమాదాలు తగ్గుతాయన్నారు.

అలాగే ప్రస్తుతం రాష్ట్రంలో గత ప్రభు త్వ హయాంలో నాయకులు ఇళ్ళ మీద దాడులు జరిగాయని, ప్రస్తుతం జరుగుతున్న దాడులు ఎంత మాత్రం సమంజ సం కాదని, ఇలాంటి చర్యలు ఖండిస్తున్నట్టు తెలియజేశారు. అనంత రం వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభు త్వం బడ్జెట్లో మన రాష్ట్రానికి ఘననీయమైన నిధులు పరిశ్రమలు కేటాయించారని కొనియాడారు. సమావేశంలో పరుశురాం, రాజశేఖర్ రెడ్డి, భరత్ రెడ్డి, మస్తానయ్య, శివ, వెంగళ్ రెడ్డి, కిరణ్‌కుమార్, ఆనంద్, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మెనూ ప్రకారం భోజనం అందించాలి

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం మెనూ ప్రకారం భోజనం అందించాలని బుచ్చిరెడ్డిపాలెం ప్రభుత్వ ఆసుపత్రి రోగులు కోరుతున్నారు. ఆసుపత్రిలో రోగులకు 3 పూటలా భోజనం అందించాలని, మెనూలో ఉన్నప్పటికీ బుచ్చిరెడ్డిపాలెం సిహెచ్‌సిలో 2 పూటలు మాత్రమే భోజనం అందిస్తున్నారు. వంట సౌకర్యం లేకపోవడంతో బయట నుండి సరఫరా చేస్తున్నారు. 250 మందితో ప్రతిరోజు ఓపి ఉంటుందని, 20 మంది ఇన్‌పేషెంట్లు ఉంటారన్నారు. రోగికి 80 రూపాయలు, డెలివరీ వారికి రూ.100 ప్రభుత్వం అందజేస్తోంది.




# శ్రీనివాస లక్ష్మీనరసింహ సుదర్శన యాగం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దర్గామిట్ట శ్రీరామ స్తూపం వద్ద గురువారం నుంచి అత్యంత వైభవంగా శ్రీ శ్రీనివాస లక్ష్మీనరసింహ సుదర్శన యాగం నిర్వహిస్తున్నామని, భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని పివిఎస్ఎస్. కృష్ణా ఆదిత్య ఆచార్యులుస్వామి (సాయి స్వామి) కోరారు. గురువారం నగరంలోని శ్రీరామ స్థూపం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీ వేంకట సర్వ సిద్ధి కాల లక్ష్మీనరసింహ పీఠం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు శ్రీ శ్రీనివాస లక్ష్మీనరసింహ సుదర్శన యాగం అత్యంత వైభవంగా నిర్వహించనునట్లు సాయిస్వామి తెలిపారు. ఈ యాగంలో ప్రధాన దేవతలు వెంకటేశ్వర స్వామి, నరసింహస్వామి, సుదర్శన స్వామి, పంచముఖ ఆంజనేయస్వామి, కాలభైరవుడు, రుద్రుడు, ప్రత్యంగిర, వారాహి, చండి, దుర్గాదేవతల యాగాలు ప్రధానంగా జరుగుతాయన్నారు. అంతేకాకుండా 164 మంది దేవతల మూల మంత్రాలతో 4 రోజులపాటు యాగం చేయడం జరుగుతుందన్నారు. కావున ఇంతటి మహా శక్తివంతమైన సకల దేవతలు కొలువునుండే యాగము కాబట్టి నగరంలోని భక్తులందరూ నాలుగు రోజులపాటు జరిగే యాగంలో పాల్గొని సకల దేవతల అనుగ్రహం పొందగలరన్నారు. ఈ యాగంలో భాగంగా గురువారం సాయంత్రం భగవత్ ప్రార్థన, గోపూజ, విశ్వక్సేన పూజ, ప్రత్యేక పూజలు జరిగాయన్నారు. శుక్రవారం గోపూజతో ప్రారంభమై 114 అన్ని కుండలములో అగ్నిప్రతిష్ట, శ్రీనివాస కళ్యాణం, పుష్పయాగం, తదితర కార్యక్రమాలు జరగనున్నాయన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఫెస్టివల్ కమిటీ మాజీ అధ్యక్షుడు అలహరి విజయ్ కుమార్, పలువురు వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు.

# బంగారు పతకం విజేతను సన్మానించిన ఆర్డీవో పావని




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణానికి చెందిన ఏడవ తరగతి విద్యార్థి సయ్యద్ మొహిద్దిన్ ఖాదరి పెన్కాక్ సిలాట్ అనే యుద్ధకళ పోటీలో నేషనల్ ఛాంపియన్షిప్‌లో పాల్గొని జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించిన విషయం తెలుసుకున్న ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని గురువారం సన్మానించి అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయి బంగారు పతకం సాధించిన సయ్యద్ మొహిద్దిన్ ఖాదరి, ఆయన కుటుంబ సభ్యులను తన కార్యాలయానికి ఆహ్వానించారు. సయ్యద్ మొహిద్దిన్ ఖాదరిను అభినందిస్తూ ఘనంగా సత్కరించి ప్రోత్సాహక బహుమతిని అందించారు. వీరితోపాటు వీరి కోచ్ సాయిని, విద్యార్థి తల్లిదండ్రులు సయ్యద్, జలీల్, సయ్యద్ ఆయిషా బేగం, విద్యార్థి చదివే మేధా స్కూల్ కరస్పాండెంట్ సుబ్బయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీవో పావని మాట్లాడుతూ.. ఎంతో కష్టతరమైన వైవిధ్యమైన యుద్ధకళ పోటీలో జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించడం ఆత్మకూరుకు గర్వకారణం అని, ఇటువంటి పతకాలు మరిన్ని సాధించి ఆత్మకూరుకు, నెల్లూరు జిల్లాకు, ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరు నిలబెట్టాలని ఆర్డిఓ అభినందించారు. కార్యక్రమంలో తండ్రి జలీల్, పాఠశాల సిబ్బంది ఇందిరా, రహీం తదితరులు పాల్గొన్నారు.

# 47 డివిజన్లో పర్యటించిన కార్పొరేటర్ రామకృష్ణ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ శాఖ మంత్రిడాక్టర్ పొంగూరు నారాయణ సహకారంతో, నెల్లూరు సిటీ 47వ డివిజన్ పరిధిలోని కామాటి వీధి, జండా వీధి ఏరియాలో 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు కామాటి వీధిలో వీధి కుక్కల బెడద అధికంగా ఉందని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ మున్సిపల్ కార్పొరేషన్ వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, శానిటేషన్ సూపర్వైజర్ ఆశీర్వాదం, శానిటేషన్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డిలను అక్కడికి పిలిపించి పరిస్థితిని వివరించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా తగిన చర్యలు చేపడతామని వారు తెలిపారు. అలాగే జండా వీధిలో కొనసాగుతున్న వాటర్ ట్యాంక్ పనుల పురోగతిపై కాంట్రాక్టర్ను కార్పొరేటర్ అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ రెహమాన్, ఐటిడిపి జనరల్ సెక్రెటరీ విజయ్, మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ ఉమేహాని బేగం తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రచందనం దుంగల అప్పగింత

**ఉదయగిరి, మేజర్న్యూస్ :** ఉదయగిరి రేంజ్ పరిధిలోని ఆర్లపడియ అటవీ ప్రాంతంలో స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు, వాహనాన్ని గురువారం ఆటవీ శాఖకు అప్పగించినట్లు ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతనెల 18న ఆర్లపడియ ఆటవీ ప్రాంతం నుంచి అక్రమంగా ఎర్రచం దనం దుంగలు తరలిస్తున్నారనే సమాచారం అందడంతో ఉదయగిరి సీఐ ఎన్.వెంకటరావు నేతృత్వంలో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో సుమారు 430 కేజీలు కలిగిన 30 ఎర్రచందనం దుంగలు, వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. స్వాధీనం చేసుకున్న దుంగల విలువ బహిరంగ మార్కెట్లో సుమారు రూ.20 లక్షల ఉండగా, ప్రభుత్వం విలువ రూ.2 లక్షలు వరకు ఉంటుందన్నారు. దీంతో స్వాధీనం చేసుకున్న దుంగలు, వాహనాన్ని ఆటవీ శాఖకు అప్పగించామని తెలిపారు. కాగా ఎర్రచందనం అక్రమ రవాణాకు సంబంధించి పోలీసులు కొందరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. కార్యక్రమంలో ఎఫ్ఎస్వో చినవెంకటయ్య, ఏబీవో బచ్చల వెంకటేశ్వర్లు, పోలీసు, ఫారెస్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయద్దు

### ధర్నాలో సిపిఎం నాయకులు ఆందోళన

**ముత్తుకూరు, మేజర్న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయొద్దని మండల సిపిఎం పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఆ పార్టీ నేతృత్వంలో గురువారం ఈ పథకాన్ని కొనసాగించాలంటూ మండల ప్రజా పరిషత్ కార్యాలయంతో పాటు తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉపాధి హామీ కూలీలతో కలిసి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఉపాధి హామీ పథకం స్థానంలో తీసుకొచ్చిన విబిజి రాంజీ పథకాన్ని తక్షణమే రద్దుచేసి ఉపాధి కూలీలకు న్యాయం చేయాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులతో పాటు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



## నూతన విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తుల ఆవేదన



**వరికుంటపాడు, మేజర్న్యూస్ :** గ్రామాలలో త్రీఫేస్ కరెంటు నిరంతరాయంగా ఉండే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుంది. ఈ నేపథ్యంలో మండలంలోని వేంపాడు పంచాయతీలో ఆర్డిఎస్ఎస్ అనే కొత్త విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారు. కానీ వేంపాడు పంచాయతీలో మొత్తం ఆరు యాబిటేషన్ల గాను మూడు యాప్టేషన్లో పనులు పూర్తి చేశారు. వేంపాడు, వెంగమాంబ పురం ఎస్సీ కాలనీలలో ట్రాన్స్ఫార్మర్లు దిమ్మెలు కట్టి కరెంటు లైన్లు లాగాకుండా అసంపూర్తిగా పనులు ఆపేశారు. ఈ అంశంపై సంబంధిత అధికారులు స్పందించి పనులను పూర్తి చేయాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మాస్టర్ ప్లాన్ మాకొద్దు




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్న్యూస్ :** ప్రజలను ఇబ్బంది పెట్టే మాస్టర్ ప్లాన్ మాకొద్దు అంటూ ప్లకార్డులు పట్టుకొని పట్టణంలోని చెన్నూరు రోడ్డు, బైపాస్ రోడ్డులోని వ్యాపారస్తులు గురువారం మున్సిపల్ కమిషనర్కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పట్టణంలో ట్రాఫిక్ను క్రమబద్ధీకరించే క్రమంలో వ్యాపారస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలని, అలాగే అధికారులు వ్యాపారస్తుల సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, అందరు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## చేపల చెరువులకు కోళ్ల వ్యర్థాలు

### పొదలకూరులో వాహనం పట్టివేత.

**పొదలకూరు, మేజర్ న్యూస్:** చేపల చెరువులకు మేతగా వినియోగించేందుకు కోళ్ల వ్యర్థాలను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు గురువారం పొదలకూరులో పట్టుకున్నారు. తిరుపతి నుంచి సంగం వైపు కోళ్ల వ్యర్థాలతో వెళ్తున్న వాహనాన్ని తనిఖీల సమయంలో అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో వాహన డ్రైవర్ మల్లి కృష్ణ, రవి అనే ఇద్దరిపై కేసు నమోదు చేశారు. రెవెన్యూ అధికారుల సహకారంతో వాహనాన్ని సీజ్ చేసి, అందులోని కోళ్ల వ్యర్థాలను డంపింగ్ యార్డులో పూడ్చి వేశారు. కేసుపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఎస్.ఐ. మహ్మద్ హనీఫ్ తెలిపారు.

## అన్నవరంలో రైతులకు శిక్షణ

**జలదంకి, మేజర్న్యూస్ :** మండలంలోని అన్నవరం గ్రామంలో గురువారం పీఎంఆర్కేవీ 25-26 పథకం కింద జరుగుతున్న మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి రామ మోహన్, గీతా కుమారిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరిలో అధిక మోతాదులో యూరియా వాడకం వల్ల జరిగే అనర్థాలు, పొటాష్ ఎరువులు వేసుకోవడం వల్ల కలిగే లాభాలు గురించి వివరించారు. సమగ్ర పోషక యాజమాన్యం, జీవన ఎరువులు మరియు జీవ శిలీంద్ర నాశినుల యొక్క ఉపయోగాలు తెలియజేశారు. సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చని తెలియజేశారు. కేవీకే శాస్త్రవేత్త అనూష మాట్లాడుతూ.. మట్టి నమూనాల సేకరణ వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీవాణి మాట్లాడుతూ.. ఈ పంట రైతులే సొంతంగా మొబైల్లో చేసుకోవచ్చని, ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని తెలియజేశారు.




## సర్వేంద్రియానం నయనం ప్రధానం

**వింజమూరు, మేజర్న్యూస్ :** మానవ శరీరంలో ఉన్న అవయవాలంటికంటే కన్ను ప్రధానమైనది అని భావించి కంటి వైద్య సమస్యలతో బాధపడుతున్న పేదవారిని ఆదుకునేందుకు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తన విపిఆర్ ఫౌండేషన్ ద్వారా వారి కష్టాలను తొలగించాలనుకున్నారు అందుకోసమే వీపిఆర్ నేత్ర కార్యక్రమాన్ని ప్రారంభించి వాహనం ద్వారా వైద్య సేవలు అందించేందుకు పూనుకున్నారు. అందులో భాగంగా గురువారం ఆరవేటి కిస్తీపురం గ్రామంలో ఉచిత విపిఆర్ నేత్ర వాహన వైద్య సేవలను ప్రారంభించారు. ఈ వైద్య సేవలకు సుమారు 265 మంది కంటి రోగులు హాజరు కాగా, వారికి పరీక్షలు నిర్వహించి.. వారిలో 128 మందికి కంటి అద్దాల అవసరమని గుర్తించి అప్పుడే అద్దాలను అందజేసినట్లు వీపిఆర్ ఫౌండేషన్ కార్యక్రమ చీఫ్ కోఆర్డినేటర్ శంకర్ తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పేదలు కంటిపు సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కిస్తీపురం సర్పంచ్ దాట్ల రమణారెడ్డి, ఫౌండేషన్ సిబ్బంది, రోగులు తదితరులు ఉన్నారు.



## పాత ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి.

**జలదంకి, మేజర్న్యూస్ :** జలదంకి మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో పాత ఉపాధి హామీ చట్టం ఉండాలని, కొత్త ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరుతూ అధిక సంఖ్యలో మహిళలు ఉపాధి కూలీలు పాల్గొనీ సిపిఎం ఆధ్వర్యంలో తెలియజేశారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.. వామపక్షాల యొక్క ఒత్తిడితో జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం వచ్చినదని, దానిని పాలకులు నిర్వీర్యం చేయకుండా ప్రజా ఉద్యమాల యొక్క ఫలితంగా ఇప్పటివరకు సాగిందని, దీనిని బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ఈ చట్టం కూడా లేకుండా చేయాలని కుట్రలో భాగంగా జిరాంజీ చట్టాన్ని తీసుకొచ్చి ఉపాధి లేకుండా చేసిందన్నారు. అందుకని ఉపాధి కూలీలు పేదలంతా ఐక్యమై పోరాడి చట్టాన్ని నిలబెట్టుకోవాలని, గ్రామీణ అభివృద్ధిని నిలబెట్టుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈనెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పోరాటాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలని వక్తలు కోరారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, రావి మాలాద్రి ,ప్రాంతీయ కమిటీ కన్వీనర్ గడ్డం మాల్యాద్రి, నాయకులు ఉపాధి హామీ కూలీలు మస్తానమ్మ సేనమ్మ, రజిని, బాదుల్లా, పద్మావతి, ఆదిలక్ష్మి తదితరులు ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

